SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 834 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | బుధవారం 24-06-2026

## అమరావతికి మేము వ్యతిరేకం కాదు



- అమరావతి పేరుతో జరుగుతున్న అవినీతికి మాత్రమే తాము వ్యతిరేకమన్న మిథున్
- మదనపల్లె మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం అడ్డుకుందని మండిపాటు
- కూటమి పాలనలో మామిడి రైతులు ఎంతో నష్టపోయారని ఆవేదన

ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతల విమర్శలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. తాజాగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ... అమరావతి డెవలప్‌మెంట్, విద్యా-వైద్య రంగాల్లో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై విమర్శలు గుప్పించారు. అమరావతి అభివృద్ధికి తమ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కానీ అక్కడ సాగుతున్న అవినీతిని మాత్రమే మిగతా 2లో

### కూటమి ఐక్యతను చూసి ఓర్వలేకనే

## వైసీపీ రాజకీయ ముసుగు లాటలు

బూతు సంస్కృతికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ
సాయికృష్ణ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతోంది:
నిందితుడైన సీఐ నాగరాజు సస్పెన్షన్, సిట్ విచారణ ముమ్మరం
ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కుల చట్రంలో బంధించాలని చూస్తే ప్రజలు బుద్ధి చెప్తారు.
రాజకీయ లబ్ధి కోసం కులాల మధ్య చిచ్చు పెట్టడమే వైసీపీ నైజం
కాపు సంక్షేమాన్ని తుంగలో తొక్కిన చరిత్ర మీది కాదా?.. గత ఐదేళ్ల పాలనలో కాపులకు చేసిన సంక్షేమంపై గణాంకాలు ఉంటే చూపించండి అంటూ మంత్రి దుర్గేష్ సవాల్



అమరావతి: రాజకీయ నాయకుల ప్రవర్తనా నియమావళి మరియు నైతిక విలువల గురించి విపక్ష వైసీపీ నేతల నుండి నేర్చుకోవాల్సిన దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర రాజకీయం లేదని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని 4వ బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన వైసీపీ నేతల వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గత ఐదేళ్ల కాలంలో వైసీపీ నేతలు ప్రదర్శించిన అసభ్యకర సంస్కృతిని మిగతా 2లో

- ★ప్రభుత్వ సంస్థల ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62కు పెంపు
- ★సీఎం చంద్రబాబు అధ్యక్షతనద కేబినెట్ కీలక నిర్ణయం
- ★రాష్ట్రంలో రూ.34 వేల కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం ఆమోదం
- ★సుమారు 35 వేల ఉద్యోగాల కల్పనకు గ్రీన్ సిగ్నల్
- ★ఉండవల్లి, జ్యూడీషియల్ అకాడమీకి భారీగా నిధులు కేటాయింపు
- ★పరవాడలోని ఫార్మాసిటీలో భారీ అగ్నిప్రమాదం
- ★సజీవ దహనమైన ఇద్దరు కార్మికులు
- ★విశాఖ ఫార్మా సిటీ అగ్ని ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు విచారం
- ★జిల్లా అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి
- ★బాధితులను ఆదుకోవాలని సీఎం ఆదేశం
- ★అనకాపల్లి జిల్లా పరవాడలోని ఫార్మా సిటీలోని దక్షిణ్ ఎనర్జీలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు.
- ★ఈ ఘటనలో ఇద్దరు కార్మికుల మృతిపై సీఎం తన సంతాపం తెలియచేశారు.

### ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ

# వయసు పెంపు

**ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం..**


**ఫార్మాసిటీలో అగ్నిప్రమాదంపై చంద్రబాబు విచారం**

**మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది**



అనకాపల్లి జిల్లా పరవాడలోని ఫార్మా సిటీలోని దక్షిణ్ ఎనర్జీలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఇద్దరు కార్మికుల మృతిపై సీఎం తన సంతాపం తెలియచేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరుపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫార్మా సిటీ అగ్నిమాపక కేంద్రం నుంచి రెండు, పరవాడ నుంచి మరొక అగ్ని మాపక శకటాలు చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చాయాని అధికారులు సీఎంకు వివరించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు. మిగతా 2లో

### పెరియార్ నాస్తికత్వాన్ని మేం అంగీకరించలేదు.. దేవుడిని నమ్ముతాం



- పెరియార్ నాస్తికత్వాన్ని అంగీకరించలేదన్న విజయ్
- దేవుడిపై తమకు విశ్వాసం ఉందని స్పష్టీకరణ
- అంబేడ్కర్, కామరాజ్ సిద్ధాంతాలే స్ఫూర్తి అన్న సీఎం

పెరియార్ రామస్వామి సామాజిక సిద్ధాంతాలను తాము స్వీకరించినప్పటికీ, ఆయన నాస్తికత్వ భావజాలాన్ని అంగీకరించలేదని మిగతా 2లో

### జగన్ చుట్టూ తిరిగేలా కాపు నేతలను

## ఉచ్చులోకి లాగుతున్నారు

**కులాలు, మతాల మధ్య జగన్ చిచ్చుపెడుతున్నారన్న జగన్**

- అంబటి, పేర్ని నాని, గుడివాడ అమర్‌నాథ్ లాంటి వారితో తప్పులు చేయించారని విమర్శ
- పాస్టర్లను అడ్డుపెట్టుకుని మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూశారని మండిపాటు



ఎన్నికల ఓటమి నిరాశతో వైసీపీ అధినేత జగన్... రాష్ట్రంలో ప్రాంతాలు, మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి మిగతా 2లో

### ప్రమాదంలో గాయపడ్డ వారికి

## అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి

**ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి**

- విశాఖ ఫార్మా సిటీ అగ్నిప్రమాదం బాధాకరం
- విశాఖ ఫార్మా సిటీ లో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలవాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.
- మంగళవారం ఉదయం పరవాడ ఫార్మాసిటీలోని దక్షిణ ఎనర్జీ కెమికల్ ఫ్యాక్టరీ భారీగా మంటలు చెలరేగి అందులో పనిచేస్తున్న త్రినాథ్, వెంకటేశ్ అనే ఇద్దరు కార్మికులు సజీవదహనం అయ్యారు.



అమరావతి : విశాఖ ఫార్మా సిటీ లో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలవాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఉదయం మిగతా 2లో

## 'నెతన్యాహూతో సహా అన్ని సమస్యలు నేనే పరిష్కరిస్తా'

- 'ఇరాన్‌తో అమెరికా యుద్ధానికి దిగడానికి ప్రధాన కారణం ఇజ్రాయెల్.. అలాంటిది ఇప్పుడు ఆ ఇజ్రాయెల్‌పైనే ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



'ఇరాన్‌తో అమెరికా యుద్ధానికి దిగడానికి ప్రధాన కారణం ఇజ్రాయెల్.. అలాంటిది ఇప్పుడు ఆ ఇజ్రాయెల్‌పైనే ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అమెరికా - ఇరాన్ శాంతి ఒప్పందం చర్చలు జరుగుతున్న సమయంలో ఇజ్రాయెల్ లెబనాన్‌పై మిగతా 2లో

## 'ప్రపంచాన్నే అధిగమిస్తాం'.. కిమ్ అణు ప్రకటనతో కలకలం!

- అణ్వాయుధాలను మరింత పెంచాలని కిమ్ పిలుపు
- 'ప్రపంచాన్ని మించే స్థాయికి చేరాలి' అని వ్యాఖ్య
- అణ్వస్త్రాలే దేశ రక్షణకు ప్రధాన బలమన్న ఉత్తర కొరియా



అణ్వాయుధాల విషయంలో ఉత్తర కొరియా మరోసారి దూకుడు ప్రదర్శించింది. దేశ అణ్వస్త్ర సామర్థ్యాన్ని మరింతగా పెంచి "ప్రపంచాన్నే అధిగమించే స్థాయికి తీసుకెళ్లాలి" అని ఆ దేశాధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ పిలుపునిచ్చారు. కొరియా వర్కర్స్ పార్టీ మిగతా 2లో

### నిందితులను కాపాడటమే

## లక్ష్యంగా సిట్ విచారణ



- సీఐ నాగరాజును ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదు
- కేసు నమోదైన మరుక్షణమే ఆయన్ను అరెస్ట్ చేయాలి కదా
- సీఐ నాగరాజును అరెస్ట్ చేయకుండా జనసేన అడ్డుకోవడం ఏంటి?

గుంటూరు: కాపు యువకుడు గాదె సాయికృష్ణ లాకప్‌డెత్ కేసులో నిందితులైన పోలీస్ అధికారులను కాపాడటమే మిగతా 2లో

- విశాఖ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం, ఇద్దరు కార్మికుల మృతి
- పరిశ్రమల్లో తక్షణమే సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని పవన్ ఆదేశం
- అనకాపల్లి జిల్లాలోని పరవాడ ఫార్మాసిటీలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేశారు.
- ఇద్దరు కార్మికులు మృతి చెందగా.. వారికి సంతాపం తెలిపారు.
- పమాద ఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు.
- పరవాడ మండలం, జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలోని 'దక్షినా ఎనర్జీ' కెమికల్ ఫ్యాక్టరీలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.
- విశాఖపట్నం పరిసరాల్లో ఉన్న పారిశ్రామికవాడల్లో ఉన్న అన్ని సంస్థల్లో వెంటనే సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని స్పష్టం చేశారు.
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

### ప్రమాదంలో కార్మికులు మరణించడం

# అత్యంత విషాదకరం

**వెంటనే సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలి**

**పరవాడ ప్రమాదంపై పవన్ దిగ్భ్రాంతి**

**మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది**



అనకాపల్లి జిల్లాలోని పరవాడ ఫార్మాసిటీలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఇద్దరు కార్మికులు మృతి చెందగా.. వారికి సంతాపం తెలిపారు. ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. బాధితులను ఆదుకోవాలని, గాయపడినవారికి వైద్య సిబ్బంది మిగతా 2లో

### ప్రజా సమస్యలను

## కమిటీ దృష్టికి తీసుకురావాలి



- శాసనసభ పిటిషన్స్ కమిటీ సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించినట్లు కమిటీ చైర్మన్ రఘురామకృష్ణంరాజు తెలిపారు.
- గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సమర్పించిన పిటిషన్లపై సుదీర్ఘంగా చర్చించామని చెప్పారు.
- ప్రతి సమస్య పరిష్కారానికి నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. మిగతా 2లో

కర్నూలు సీమకిరణం నంద్యాల
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



# రక్త మార్పిడి సేవల్లో జాతీయ గుర్తింపు

## కర్నూలు జీజీహెచ్ రక్త కేంద్రానికి (ఎన్ బి టి సి) జాతీయ అవార్డు

కర్నూలు ప్రతినిధి, జూన్ 23, (సీమకిరణం న్యూస్): రక్త మార్పిడి సేవల్లో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్) రక్తకేంద్రం ప్రతిష్ఠాత్మక జాతీయ రక్త మార్పిడి మండలి (ఎన్ బిటిసి) అవార్డును అందుకుంది. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 16న గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా 42 స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహించి, 13,546 యూనిట్ల స్వచ్ఛంద రక్తదానాలను సేకరించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడంతో కర్నూలు జీజీహెచ్ రక్తకేంద్రానికి ఈ జాతీయ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో ఈ అవార్డు దక్కడం ఆసుపత్రికి గర్వకారణమని అన్నారు. రక్త కేంద్ర వైద్యులు, సిబ్బంది, స్వచ్ఛంద రక్తదాతలు, సేవా సంస్థలు మరియు ప్రజల సహకారంతోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి, ప్రొఫెసర్ ఓ హెచ్‌వోడీ డా. జి. బాలేశ్వరి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎస్. సునీత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. షేక్ షహనాజ్, డా. సి. రవికాంత్, కౌన్సిలర్ కిరణ్, ల్యాబ్ టెక్నీషియన్లు జగదీశ్వర్ రెడ్డి, స్టాఫ్ నర్సులు గేరా సుజాత, ఇందిరా విశ్వాసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా రీ సర్వే పూర్తి కావలి

## ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ వెంకట చెన్నయ్య




ప్యాపిలి, జూన్ 23 (సీమ కిరణం న్యూస్) : నాన్-సిగ్నల్ ప్రాంతాల్లో రీ-భూ సర్వే పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ వెంకట చెన్నయ్య , డిఐ వైఎస్ సురేష్, డిఐ వైయస్ చంద్రశేఖర్ మండలంలోని సర్వేయర్లకు సూచిం చారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో సర్వేర్లతో సమావేశం నిర్వహించరు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ. సిగ్నల్ అందు బాటులో లేని ప్రాంతాల్లో సర్వే నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, వాటికి తగిన పరిష్కార మార్గాలను అనుసరించాలని తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ-భూ సర్వే కార్యక్రమం ద్వారా భూ రికార్డుల్లో పారదర్శకత పెరుగుతుందని, రైతులకు భూ హక్కుల పరిరక్షణ కలుగుతుందని పేర్కొన్నారు. సర్వే సమయంలో క్షేత్రస్థాయిలో ప్రజలతో సమన్వయం చేసుకుంటూ ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు.సర్వేయర్లు సాంకేతిక పరికరాల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నాన్-సిగ్నల్ ఏరియాల్లో ఆఫ్‌లైన్ విధానాలను సమర్థవంతంగా ఉపయోగించి పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సర్వే పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల సర్వేయర్లు, సంబంధిత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేర్ నాగరాజు నాయక్, సర్వేయర్లు మల్లికార్జున పాల్గొన్నారు.

# పత్తికొండలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలి

## సీఎం పత్తికొండ నియోజకవర్గం జొన్నగిరి కి వస్తున్నా సందర్భంగా

## ఐ. ఏ. ఎల్. ఆధ్వర్యంలో బహిరంగ లేఖ

పత్తికొండ జూన్ 23, (సీమకిరణం న్యూస్):రెవిన్యూ డివిజనల్ కేంద్రమైన పత్తికొండలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని పత్తికొండ బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి, ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ (ఐ. ఏ. ఎల్ ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. సురేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఈ నెల 24 వ తేదీన బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం జొన్నగిరి గోల్డ్ కర్మాగారన్ని ప్రారంభించడానికి వస్తున్నా సందర్భంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ.ఏ.ఎల్) ఆధ్వర్యంలో బహిరంగ లేఖను మంగళవారం నాడు విడుదల చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు కు బహిరంగ లేఖ వ్రాసినట్లు పత్తికొండ బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి, ఐ. ఏ. ఎల్. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. సురేంద్ర కుమార్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. రెవిన్యూ డివిజన్ కేంద్రనైనా పత్తికొండలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు అవసరం ఎంతైనా ఉందన్నారు.పత్తికొండలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని



చెప్పారు. ప్రస్తుతం ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ రెవిన్యూ డివిజన్ లకు కలిపి ఆదోనిలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఉందని చెప్పారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మిగనూరు లో ఒక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు కు మంజూరు చేసిందని తెలిపారు.అలాగే ఆదోనిలో ఒక అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు కు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ఆదోనిలో ఇప్పటికే సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఉందని అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో సీనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేసిందని చెప్పారు.పత్తికొండ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని పత్తికొండ న్యాయవాదులు గత నాలుగు సంవత్సరాలనుండి సంబంధిత శాఖ అధికారులకు, మంత్రులకు వినతిపత్రలు ఇచ్చారని గుర్తు చేశారు..పత్తికొండ కు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు కాకపోవడంతో పత్తికొండ న్యాయవాదులు, కాక్షిదారుల ఆశలపై నీళ్లు చల్లినట్లు అయిందని చెప్పారు .పత్తికొండ కోర్టు పరిధి చివారు గ్రామాల నుంచి కాక్షిదారులు దాదాపు 100 కిలోమీటర్లు దూరంలో ఉన్న ఆదోని కోర్టుకు పోవలసి వస్తుందని ఈ విదంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆదోనికి పోవడానికి కనీసం బస్సులు కూడా సరిగా లేవని గంటల తరబడి బస్సులు కోసం వేసిచుడవలసిన పరిస్థితి దాపూరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదోనిలో ఎన్ని అదనపు కోర్టులు ఏర్పాటు చేసిన మాకు అభ్యంతరం లేదని కానీ పత్తికొండలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయక పోవడం చాలా దురదృష్టక రమన్నారు.ఈ ప్రాంత న్యాయవాదులు మరియు కాక్షిదారులు ఎంతో వ్యయ ప్రయాసలకు కోర్చి ఆదోనికి పోతున్నారని చెప్పారు .పత్తికొండలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు అయితే వారి కష్టాలు తిరుతాయని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి పత్తికొండలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు కు కృషి చేయాలని బి. సురేంద్ర కుమార్ కోరారు.

# రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీడీవో శ్రీనివాసరావు



ప్యాపిలి, జూన్ 23 (సీమ కిరణం న్యూస్) : చిన్న, సన్నకారు రైతులు పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు సూచించారు. ఈ పథకం ద్వారా 16 రకాల మొక్కలు అందు బాటులో ఉన్నాయన్నారు.మామిడి, జామ, నిమ్మ, బత్తాయి , మునగ, మల్లే పూలు, పనస, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ మొదలగు వంటివి పండ్ల తోటల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కింద వివిధ రకాల పనులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. తోటల ఏర్పాటు, గుంతల తవ్వకం, నీటి సంరక్షణ పనులు, మొక్కల సంరక్షణకు సంబంధించిన సదుపాయాలను రైతులు వినియోగించుకోవచ్చన్నారు.పండ్ల తోటల పెంపకం ద్వారా రైతులకు దీర్ఘకాలిక ఆదాయం లభించడంతో పాటు వ్యవసాయ రంగంలో స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అర్హులైన రైతులు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ కానీ, మండల కార్యాలయం లేదా సంబంధిత అధికారులను సంప్రదించి పథకాల వివరాలు తెలుసుకుని ప్రయోజనం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీవోలు శ్రీ విద్య , రవీంద్ర,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొనారు.

# ముఖ్యమంత్రి జొన్నగిరి పర్యటన

# ఏర్పాట్లను పరిశీలించిన సి.యం ప్రోగ్రాం కోఆర్డినేటర్, జిల్లా కలెక్టర్





## తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామ సమీపంలోని జియో మైసూర్ బంగారు గనుల వద్ద హెలిప్యాడ్, సమావేశ ప్రాంగణం, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించిన సి.యం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు (సీమకిరణం న్యూస్): జూన్:23 : 24న జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లను సి.యం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి మంగళవారం పరిశీలించారు.జొన్నగిరిలో జియో మైసూర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంగారు గనుల ప్రాజెక్టులో నూతన ప్లాంట్‌కు ముఖ్యమంత్రి భూమిపూజ చేసి ప్రారంభించనున్న నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను సి.యం ప్రోగ్రాం కోఆర్డినేటర్, కలెక్టర్ పరిశీలించారు.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమ వేదిక, రహదారులు, పారిశుద్ధ్యం, ఆహారం, తాగునీరు, విద్యుత్ సరఫరా, అంతర్జాలం, రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రత, వైద్య సదుపాయాల ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని సి.యం ప్రోగ్రాం కోఆర్డినేటర్, కలెక్టర్ సూచించారు.పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, శాఖల వారీగా కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్ల పర్యవేక్షణ లోపరహితంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలన సందర్భంగా కలెక్టర్ జియో మైసూర్ సంస్థ సిబ్బంది శిక్షణార్థం ఏర్పాటు చేసిన 3డి సిములేటర్‌ను సందర్శించారు. అత్యాధునిక సిములేటర్ యంత్రం ద్వారా సిబ్బందికి డ్రైవింగ్ మెళకువలు మరింత సమర్థవంతంగా నేర్పడానికి వీలవుతుందని సంస్థ ప్రతినిధులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఇ. శ్యాం కుమార్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి





## మాధవరం సమీపంలో హెలిప్యాడ్, భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి

కర్నూలు, (సీమకిరణం న్యూస్): జూన్ 23: ముఖ్యమంత్రి పర్యటనకు సంబధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. మంగళవారం మంత్రాలయం మండలం మాధవరం గ్రామం సమీపంలో హెలిప్యాడ్, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి గురువారం మంత్రాలయం లో పర్యటించే అవకాశం ఉన్నందున సంబంధించిన అన్ని ఏర్పాట్లు సమన్వయంతో, ఎటువంటి లోపాలకు తావులేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణ పనులను నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని సూచించారు. అలాగే హెలిప్యాడ్ పరిసర ప్రాంతాల్లో భద్రతా చర్యలు పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిర్వహణ, వాహనాల పార్కింగ్, రాకపోకల మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు, రవాణా శాఖ అధికారులకు సూచించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ హెలిప్యాడ్ ప్రాంతం, సభా వేదిక స్థలం, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) మధుసూదన్ రెడ్డి, ఆర్. అండ్.బి ఎస్. ఈ మహేశ్వర రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాసరాజు, తహశీల్దార్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాకు రాహుల్ సైతం!

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం-- జనసేన--బీజేపీ కూటమికి చెందిన మంత్రులు, శాసనసభ్యులు, నాయకులకు ఒక సూచన.. కాదు ఒక హెచ్చరిక కూడా! నిన్నటి జగన్ అండ్ కో అరాచక పాలనను ప్రజలు మరువకముందే అదే బాటలో పయనించే ప్రయత్నం చేస్తున్న వారికి మాత్రమే ఈ హెచ్చరిక. రాజ్యం వీరభోజ్యం అన్నట్టుగా సాగిన జగన్మోహన్‌రెడ్డి పాలనను ఆదర్శంగా తీసుకొని అదే బాటలో పయనించాలనుకొనేవారు తస్మాత్ జాగ్రత్త! గత ప్రభుత్వంపై ఏవగింపుతో ప్రజలు తమకు అఖండ విజయాన్ని అందించారన్న వాస్తవాన్ని మరచి కొంతమంది శాసనసభ్యులు గతంలో మాదిరి సామంత రాజులుగా వ్యవహరించాలని అనుకుంటున్నారు. ఇటువంటి వారు తమ పోకడల ద్వారా ప్రభుత్వానికి అప్రతిష్ఠ తీసుకురావడమే కాకుండా రాష్ట్రానికి కూడా తీరని ద్రోహం చేయబోతున్నారని గుర్తెరగాలి. ఏ రాయి అయితేనేం పళ్లు రాలగొట్టుకోవడానికి అన్న భావన ప్రజల్లో ఏర్పడితే అది రాష్ట్ర ప్రయోజనాలకు తీరని నష్టం కలిగిస్తుంది. ఏ కారణాల వల్ల ప్రజలు జగన్‌రెడ్డి పాలనను తిరస్కరించారో మరచిపోయి తాము కూడా అదే పెడదారిలో పయనించాలనుకుంటే ప్రజలు సహించబోరని తెలుసుకోవాలి. అధికార కూటమి నేతల చర్యల వల్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రతిష్ఠ మాత్రమే దెబ్బతింటుందని అనుకోవడం పొరపాటు. చంద్రబాబు నాల్గవ పర్యాయం ముఖ్యమంత్రి అయ్యారు. 2029 ఎన్నికల నాటికి ఆయన వయసు 78 ఏళ్లు దాటుతుంది. ఈ ఐదేళ్లలో ప్రభుత్వ ప్రతిష్ఠ మసకబారి 2029లో మళ్లీ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే తమ పరిస్థితి, రాష్ట్రం పరిస్థితి ఏమిటో కూటమి ఎమ్మెల్యేలు అనుక్షణం గుర్తించుకోవాలి. లేని పక్షంలో రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోతుంది.గత ఐదేళ్లలో భ్రష్టుపట్టిపోయిన పాలనా వ్యవస్థను గాడిలో పెట్టడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. మారిన పరిస్థితులలో కేంద్రంలో పెరిగిన తన పరపతిని ఉపయోగించి రాష్ట్రానికి మేలు చేకూర్చడానికి ఆయన ప్రయత్నిస్తున్నారు. ఆ ప్రయత్నాలు ఫలించడమూ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయి నుంచి అందుతున్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. గత పాలనలోని అవలక్షణాలను కొంతమంది ఎమ్మెల్యేలు, నాయకులు పుణికిపుచ్చుకొని అధికార దర్పం వెలగబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాంతం నాది, ఇక్కడ నా మాటే చెల్లుబాటు అవుతుంది అన్నట్టుగా కొందరు విర్రవీగుతున్నారు. గుంటూరు జిల్లాలో తాజాగా జరిగిన రెండు సంఘటనలను తీసుకుందాం. ఒక ఎమ్మెల్యే భర్త తాను గతంలో అంగీకరించిన ధర కంటే తక్కువ ధరకే భూమిని తనకు అమ్మాలని సదరు భూ యజమానిపై దౌర్జన్యం చేశారు. తన మాట వినని ఆ భూ యజమానిపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టించారు. గత ప్రభుత్వంలో ఇలాంటి దురాగతాలు జరగడం వల్లనే కదా ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించారు! అదే గుంటూరు జిల్లాలో అదే రోజు మరో ఎమ్మెల్యే సతీమణి పుట్టినరోజు వేడుకలకు పోలీసు అధికారులు హాజరై సభ్య సమాజం ఆశ్చర్యపోయేలా చేశారు. జగన్ పాలనలో ఇలాంటివే జరిగాయి. పాత అలవాట్ల ప్రకారం పుట్టినరోజు వేడుకలకు పోలీసు అధికారులను అనుమతించిన సదరు ఎమ్మెల్యే తాను ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నానన్న విషయం మరచిపోయారు. అయితే ఈ రెండు సందర్భాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరించిన తీరు ముదావహం. ఎమ్మెల్యే భర్త ఆదేశాల ప్రకారం తక్కువ ధరకు భూమి విక్రయించడానికి నిరాకరించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టిన ఇన్‌స్పెక్టర్‌ను ప్రభుత్వం వెంటనే బదిలీ చేసింది. ఆ అధికారిని వేకెన్సీ రిజర్వుకు బదిలీ చేశారు. అధికార పార్టీ నాయకుల ఆదేశాలను పాటించడమే తమ విధి అన్నట్టుగా వ్యవహరించే అధికారులకు ఇదొక హెచ్చరిక! గతంలో ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వ పెద్దలు చర్యలు తీసుకోకపోగా ప్రోత్సహించేవారు. ఎమ్మెల్యే భార్య పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న పోలీసు అధికారులు అందరికీ మెమోలు జారీ చేయాలని కూడా చంద్రబాబు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. రూల్ ఆఫ్ లా పాటించడం అంటే ఇదీ. ప్రజాస్వామ్యంలో పాలకులైనా, అధికారులైనా ప్రజలకే జవాబుదారీగా ఉండాలి. తప్పు జరిగినప్పుడు తర తమ భేదం చూపకుండా చర్యలు తీసుకుంటే రూల్ ఆఫ్ లా పాటించినట్టు అవుతుంది. అది నాగరిక పాలన అవుతుంది. గత ఐదేళ్లలో ఆటవికంగా సాగిన పాలనను చూశాం. ఇప్పుడు కూడా అవే పరిస్థితులు పునరావృతం అయితే ప్రజలు ఎంత మాత్రం సహించరు. ప్రభుత్వంలో తప్పులు జరిగినప్పుడు చంద్రబాబు వెంటనే స్పందించడాన్ని అభినందించాల్సిందే.సున్నిత మనస్కులు మాత్రమే ఇలా స్పందిస్తారు. పాలెగాళ్ల పోకడలను జీర్ణించుకున్నవారు మాత్రం అరాచకాలు జరిగినప్పుడు ఆనందిస్తారు. జగన్‌రెడ్డి పాలనలో జరిగిన దౌర్జన్యాలు, దురాగతాలకు ప్రతీకారం ఇంకెప్పుడు తీర్చుకుంటారు? అంటూ తెలుగు తమ్ముళ్ల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబుపై విపరీతమైన ఒత్తిడి వస్తోంది. అయినా ఆయన సంయమనం పాటిస్తున్నారు. పాలెగాళ్ల రాజ్యాన్నే కొనసాగిస్తే రాష్ట్ర ప్రతిష్ఠ మంటగలసిపోతుందని ఆయనకు తెలుసు. అందుకే గత ఘోరాలు, నేరాలపై ఆధారాలు లభించినప్పుడు చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటున్నారు. తెలుగు తమ్ముళ్లు ఆవేశపడుతున్నారని ఆయన కూడా ఆవేశపడటం లేదు. అదే సమయంలో హద్దు మీరుతున్న పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులకు వాతలు పెడుతున్నారు. గుంటూరు జిల్లాలో జరిగిన సంఘటనలను మంత్రివర్గ సమావేశంలో పరోక్షంగా ప్రస్తావిస్తూ ‘నేను మా వాళ్లను హెచ్చరిస్తాను. మీరు మీ వాళ్లకు క్లాస్ తీసుకోండి’ అని జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు చంద్రబాబు సూచించారు. దీనిపై పవన్ కల్యాణ్ స్పందిస్తూ, కూటమి ఎమ్మెల్యేలతో ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసి హెచ్చరిద్దామని అభిప్రాయపడ్డారు. కొన్ని జిల్లాల్లో కొంతమంది నాయకులు ఫలానా ప్రాంతాన్ని తమకు రాసిచ్చారు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. అక్కడ ఏది కావాలన్నా, ఏది జరగాలన్నా తన అనుమతి తప్పనిసరి అని హుకుం జారీ చేస్తున్నారు. రాయించుకోవడానికి మీరెవ్వరు? రాసివ్వడానికి వారెవ్వరు? ప్రజలు మీకు ఐదేళ్లపాటు అధికారంలో ఉండి తమకు సేవ చేయమని మాత్రమే రాసిచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజల పనులు కావాలన్నా, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలన్నా స్థానిక ఎమ్మెల్యే అనుమతి తీసుకోవాలా? ఏ చట్టంలో, ఏ రాజ్యాంగంలో ఇలా రాశారు? అధికారుల విధుల్లో జోక్యం చేసుకొనే అధికారం ఎమ్మెల్యేలకు ఎవరిచ్చారు? అధికారులకు జీతాలు ఇస్తున్నది ఎమ్మెల్యేలకు ఊడిగం చేయడానికి కాదు!

# పెట్రోలు పంపు డీలర్లకు కమీషన్ పెంపు ధరలు పెరిగే అవకాశముందా



ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) కమీషన్ పెంపుపై ఇటీవల ఎక్స్ లో పోస్ట్ చేసింది. పెండింగ్ లో ఉన్న వ్యాజ్యం పరిష్కారాన్ని అనుసరించి డీలర్ల మార్జిన్ ను సవరించినందుకు ఆనందంగా ఉందని తెలిపింది. కొత్త కమీషన్ మార్జిన్ 2024 అక్టోబర్ 30 నుంచి అమలులోకి వస్తుందని వెల్లడించింది. దీనివల్ల రిటైల్ విక్రయ ధరపై ఎలాంటి మార్పు ఉండదని తెలిపింది. కస్టమర్ సర్వీసు ప్రమాణాలను, రిటైల్ అవుట్ లెట్ సిబ్బంది సంక్షేమాన్ని పెంచడానికి దోహదపడుతుందని అభిప్రాయ పడింది. అలాగే బీపీపీఎల్, హెచ్ పీసీఎల్ కూడా తమ డీలర్ల కమీషన్ ను పెంచుతున్నట్టు తెలిపారు. సరకు రవాణాలో అంతరాష్ట్ర హేతుబద్ధీకరణ నేపథ్యంలో చమురు సంస్థలు కమీషన్ పెంపు నిర్ణయాన్ని తీసుకున్నాయి. దీని వల్ల రిటైల్ విక్రయాల్లో వైవిధ్యం తగ్గుతుంది. మోడల్ నియామావళి అమల్లో ఉన్న భౌగోళిక ప్రాంతాలలో మినహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఉత్పత్తి ధరలకు విక్రయించేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకుంది. చమురు సంస్థల నిర్ణయాన్ని మంత్రి హర్దీప్ సింగ్ పూరీ స్వాగతించారు. మారుమూల ప్రాంతాల్లోని వినియోదారులకు ప్రయోజనం చేకూరేలా ఇంట్రా స్టేట్ సరుకు రవాణా హేతుబద్ధీకరణ చేయడాన్ని ప్రశంసించారు. ప్రభుత్వం రంగ సంస్థలు అంతర్రాష్ట్ర టారీఫ్ లను హేతుబద్ధీకరించడంతో కొన్ని ప్రాంతాలలో పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా ఒడిశాలో మల్కన్ గిరిలోని కూనన్ పల్లి, కలిమెల లో పెట్రోలు ధర రూ.4.69 నుంచి రూ 4.55 వరకూ, డీజిల్ ధర రూ.4.45 నుంచి రూ.4.32 వరకూ తగ్గనుంది. ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్, బైలాడియా, కాటే కల్యాణ్, బచేలి, దంతేవాడలో కూడా ధరలు తగ్గనున్నాయి. వీటితో పాటు అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, మిజోరాం లలో కూడా తగ్గుదల ఉంటుంది. డీలర్ల కమీషన్ పెంపు వల్ల దేశంలోని ఇంధన అవుట్ లెట్లను ప్రతి రోజూ సందర్శించే సుమారు 7 కోట్ల మంది పౌరులకు మెరుగైన సేవలు అందనున్నాయి. డీలర్లకు కమీషన్ పెంచినా పెట్రోలు ధర పెరగకపోవడం వల్ల వారికి ప్రయోజనం కలుగుతుంది. దేశ వ్యాప్తంగా దాదాపు 83 వేల పెట్రోలు పంపులు నడుపుతున్న డీలర్లు, అలాగే వాటిలో పనిచేస్తున్న దాదాపు పది లక్షల మంది సిబ్బందికి మేలు జరుగుతుంది.

# రిటైర్మెంట్ తర్వాత కూడా ప్రతినెలా ఆదాయం కావాలా ఈ పెన్షన్ ప్లాన్‌తో ఎంతో ప్రయోజనం




పదవీ విరమణ సమయానికి మనల్ని ఆదుకునేందుకు అనేక సాధనాలు ఉన్నాయి. వాటిలో యూఎల్ఐపీ (యులిప్) పెన్షన్ ప్లాన్ అత్యంత ఉపయోగంగా ఉంటుంది. మీ పెట్టుబడిని జీవితం కాలం లెక్కించడంతో పాటు డబుల్ ఇంజిన్ ఫెక్సిబిలిటీ, మార్కెట్ లింక్డ్ గ్రోత్ ను పొందుతారు. మీ పదవీ విరమణ కార్పస్ ను పెంచడానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. యూనిట్ లింక్డ్ ఇన్స్యూరెన్స్ ప్లాన్ లేదా యులిప్ అనేది ఒక రకమైన లైఫ్ ఇన్స్యూరెన్స్ పాలసీ. దీని ద్వారా బీమాతో పాటు పెట్టుబడికి ప్రయోజనం లభిస్తుంది. అంటే మీకు బీమా రక్షణ అందిస్తూనే సంపద పెంచుకోవడానికి అవకాశం కలుగుతుంది. యులిప్ లో పెట్టే పెట్టుబడిని ప్రీమియం అంటారు. దీనిలో కొంత మొత్తాన్ని బీమా కవరేజీకి, మిగిలిన దాన్ని మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెడతారు. యులిప్ పెన్షన్ ప్లాన్ మీకు అనేక రకాల ప్రయోజనం కలిగిస్తుంది. డబ్బులను ఎక్కడ పెట్టుబడి పెట్టాలో ఎంపిక చేసుకునే అవకాశం కలుగుతుంది. మీ రిస్క్ ప్రొఫైల్, రిస్క్ అపెటిట్ ఆధారంగా ఈక్విటీ ఫండ్స్, డెట్ ఫండ్స్, లేదా ఈ రెండింటి కలయికలో మీ ప్రీమియాన్ని పెట్టుబడిగా పెట్టవచ్చు. ఒకరకంగా చెప్పాలంటే మీ ప్రీమియంలో వందశాతం వరకూ ఈక్విటీలో పెట్టుబడి పెట్టుకునే వీలుంటుంది. యలిప్ పెన్షన్ ప్లాన్ ద్వారా ఒకే ప్లాన్ లో అన్ని దశల్లోనూ సరైన బ్యాలెన్స్ చేయడానికి ఫండ్స్ మధ్య మారే వెసులుబాటు ఉంటుంది. స్థిర పోర్ట్ ఫోలియోకు కట్టుబడి ఉండకుండా మీరు నచ్చిన ఫండ్లకు మారిపోవచ్చు. రాబడి పెంచుకునే లక్ష్యంలో భాగంగా మార్కెట్ పరిస్థితులను బట్టి ఫండ్ల ను మార్చుకుంటూ వెళ్లే అవకాశం ఉంటుంది. యులిప్ పెన్షన్ ప్లాన్ లో ఐదేళ్ల పెట్టుబడిని పూర్తి చేసిన తర్వాత, డబ్బులు అవసరమైతే పాక్షిక ఉపసంహరణలు చేసుకోవచ్చు. ఉద్యోగ విరమణ తర్వాత కార్పస్ లో 60 శాతాన్ని పన్నురహితంగా ఉపసంహరించుకునే అవకాశం కలుగుతుంది. మిగిలిన 40 శాతం యాన్యుటీలో పెట్టుబడి గా జమచేస్తారు. తద్వారా ఉద్యోగ విరమణ తర్వాత మీకు నిరంతరం ఆదాయం వచ్చే అవకాశం కలుగుతుంది.

# ఈ సింపుల్ చిట్కాతో లక్ష్మీ కటాక్షమే స్టాక్ మార్కెట్‌లో అనుసరించాల్సిన వ్యూహమిదే




దీపావళి సందర్భంగా లక్ష్మీదేవి పూజ అత్యంత ప్రధానమైంది. ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పూజ నిర్వహించాలి. అప్పుడే లక్ష్మీదేవి కటాక్షం కలిగి సిరి సంపదలు, ఆరోగ్య ఐశ్వర్యాలు కలుగుతాయి. అలాగే స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. పూజ చేసేటప్పుడు వివిధ వస్తువులు ఎలా ఉపయోగపడతాయో, స్టాక్ మార్కెట్ లో రాబడి పెరగడానికి మీ పెట్టుబడి పోర్ట్ పోలియో కీలకంగా ఉంటుంది. స్టాక్ మార్కెట్ లో మీ పెట్టుబడి పోర్ట్ పోలియో సక్రమంగా ఉన్నప్పుడే దీర్ఘకాలంలో రాబడి బాగా పెరుగుతుంది. ఒక వ్యక్తి లేదా సంస్థకు ఉన్న పెట్టుబడుల సమాహారాన్నే పోర్ట్ పోలియో అంటారు. దీనిలో స్టాక్ లు, బాండ్లు, నగదు, రియల్ ఎస్టేట్ తదితర విభిన్న ఆస్తులు ఉంటాయి. ఒకే దానిపై ఇన్వెస్ట్ చేయకుండా అన్నింటిపై సమానంగా ఉండేలా చూసుకోవాలి. ఒక దానిలో నష్టమొచ్చినా, మరో దానిలో లాభపడే అవకాశం ఉంది. కాబట్టి పెట్టుబడి పోర్ట్ పోలియో అనేది ప్రతి పెట్టుబడిదారుడికీ అది కీలకం. పూజ చేసేటప్పుడు వివిధ వస్తువులు ఎలా ఉపయోగపడతాయో, సంపదను పెంచడానికి మీ పోర్ట్ పోలియోలోని విభిన్న ఎంపికలు అవసరమవుతాయి.

**ఈక్విటీ**

పూజ చేసేటప్పుడు దీపం అత్యంత కీలకం. చీకటిని పారద్రోలడానికి ఇది ఉపయోగపడుతుంది. ప్రకాశవంతమైన వెలుగును అందిస్తుంది. అలాగే సంపదను పెంచేందుకు అవసరమైన వాటిలో ఈక్విటీ పెట్టుబడులు దీపంలా ఉపయోగతాయి. గదికి వెలుగును అందించే దీపంలా.. మీ సంపద పెరిగేందుకు మార్గం చూపుతాయి.. ఈక్విటీలు ఎల్లప్పుడూ సానుకూల రాబడిని అందిస్తాయి.

**బాండ్లు**

పూజ చేసేందుకు అత్యంత అవసరమైనవి పువ్వులు. వీటిని అలంకరించడం వల్ల విగ్రహానికి ఎంతో అందం వస్తుంది. మనసుకు ఉత్సహం కలిగించడంతో పాటు సువాసనలు వెదజల్లుతాయి. ఇదే మాదిరిగా మీ పోర్టు పోలియోలో బాండ్లు, డిబెంచర్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు ఉపయోగపడతాయి. మీ సంపద పెరిగేందుకు ఎంతో దోహదపడతాయి. లక్ష్మీపూజలో పువ్వుల మాదిరిగా మీ పెట్టుబడులకు అందాన్ని, రాబడిని అందజేస్తాయి.

**బంగారం**

పూజలో మరో అత్యంత ముఖ్యమైన వస్తువు తిలకం. దీన్ని చాలా శుభప్రదంగా భావిస్తారు. పూజ సమయంలో అందరూ తమ నుదుటపై తిలకం ధరిస్తారు. ఇలా చేయడం వల్ల మీ పూజకు పరిపూర్ణత కలుగుతుంది. ఇదే మాదిరిగా మీ సంపదకు బంగారంపై పెట్టుబడి రక్షణగా ఉంటుంది. అత్యంత నమ్మకమైన పెట్టుబడి మార్గంగా బంగారాన్ని పేర్కొంటారు. కాబట్టి మీ పోర్ట్ పోలియోలో బంగారంపై పెట్టుబడులు తప్పనిసరిగా ఉండాలి.

**ట్రెజరీ బిల్లులు**

పూజా సమయంలో నాణేలు గానీ డబ్బును గానీ లక్ష్మీదేవి చిత్రపటం వద్ద ఉంచుతారు. పూజ చేసే సమయంలో ఇది చాలా అవసరం. తద్వారా సంపద పెరుగుతుందని భావిస్తారు. అలాగే మీ పెట్టుబడి పోర్ట్ పోలియోలో ట్రెప్స్ (ట్రెజరీ బిల్లుల తిరిగి కొనుగోలు ఒప్పందాలు) చాలా అవసరం. పూజ సమయంలో సమర్పించే నాణేల మాదిరిగా మీ పోర్ట్ పోలియో కు సంపూర్ణతను అందిస్తాయి.

# భారత్‌లో బంగారం కొనుగోళ్లు ఎందుకు పెరిగాయి చైనాను అధిగమించిన ఇండియా



కేవలం మూడు నెలల్లో జూలై నుండి సెప్టెంబర్ 2024 వరకు భారతీయులు 248.3 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ కాలంలో చైనాలో ప్రజలు కొనుగోలు చేసిన 165 టన్నుల కంటే 51 శాతం ఎక్కువ. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజా డేటా ప్రకారం.. భారతీయులు ఎక్కువగా బంగారాన్ని నాణేలు, బార్ల రూపంలో కొనుగోలు చేస్తారు. అలాగే, జూలై-సెప్టెంబర్‌లో ఏడాది ప్రాతిపదికన ఎల్లో మెటల్ లోహానికి భారతదేశం డిమాండ్ 18 శాతం పెరిగింది.

**భారతీయుల బంగారం కొనుగోళ్లు ఎందుకు పెరిగాయి?**

ఎల్లో మెటల్ దిగుమతిని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించడం వల్ల బంగారం డిమాండ్ పెరగడానికి ప్రధాన కారణం. జూలై 23న కేంద్ర బడ్జెట్ 2024-25 ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగం సందర్భంగా దీనికి సంబంధించిన ప్రకటన చేశారు.

**పెళ్లి, పండుగ డిమాండ్**

ధన్‌తేరాస్, వివాహ డిమాండ్ కారణంగా భారతదేశం బంగారం డిమాండ్ %ు%4లో పదిలంగా ఉందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ప్రాంతీయ %జజుూ% సచిన్ జైన్ ఉటంకిస్తూ ఎకనామిక్ టైమ్స్ ఒక నివేదిక పేర్కొంది. సుంకం తగ్గింపు ప్రభావంతో బంగారం ధరలో నిరంతర పెరుగుదల ఉన్నప్పటికీ, పెట్టుబడిదారులు తమ హోల్డింగ్‌లకు జోడించే అవకాశాలుగా ధరల మార్పు చేర్పుల కోసం వేచి ఉండే అవకాశం చూడవచ్చని అన్నారు. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో భారతీయ వినియోగదారులు 77 టన్నుల బంగారు నాణేలు, కడ్డీలను కొనుగోలు చేశారు. చైనీయులు 62 టన్నులు కొనుగోలు చేశారు.


**జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో..**


భారతదేశం బార్, కాయిన్ డిమాండ్ 2012 నుండి జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో అత్యధిక స్థాయికి చేరుకుంది. జూలై సుంకం నేతృత్వంలోని ధరల మార్పు చేర్పులు పెట్టుబడిదారుల ఆశావాదం, బుల్లిష్ ధర అంచనాలను వేగవంతం చేసింది. ఇది చాలా మంది పెట్టుబడిదారులను మార్కెట్లోకి ప్రవేశించడానికి అనుమతించిందని జైన్ పేర్కొన్నారని %జు% నివేదిక తెలిపింది. జులై చివరి నాటికి వినియోగదారుల డిమాండ్ ఊపందుకుంది. అలాగే సెప్టెంబర్ మధ్యకాలం వరకు బలంగా ఉందని జైన్ తెలిపారు. పెట్టుబడి డిమాండ్‌లో 41 శాతం పెరుగుదల ఉందన్నారు.

**పెరిగిన డిమాండ్**

జూలై-సెప్టెంబర్ 2024లో భారతదేశంలో బంగారు ఆభరణాల డిమాండ్ గత సంవత్సరంతో పోలిస్తే 10 శాతం పెరిగి 171.6 టన్నులకు చేరుకుంది. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో బంగారం డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. అయితే పసుపు లోహం సగటు ధర 10 గ్రాములకు రూ. 66,614గా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో 10 గ్రాములకు రూ. 51,259.80గా ఉంది. బంగారానికి బలమైన డిమాండ్ అంచనా 2024 అధ్యక్ష ఎన్నికలు, పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అస్థిర ఈక్విటీ మార్కెట్ నేపథ్యంలో బంగారం బుల్ రన్‌లో ఉంది. అయితే సంవత్సరం పూర్తిగా చూస్తే బంగారం డిమాండ్ 700-750 టన్నుల శ్రేణిలో ఉంటుందని భావిస్తున్నామని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ప్రాంతీయ సచిన్ జైన్ అభిప్రాయపడ్డారు. గత ఎనిమిది త్రైమాసికాల్లో మొత్తం బంగారం డిమాండ్‌లో చైనాను భారత్ రెండుసార్లు అధిగమించింది. ఇది 2022, 2023 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికాల్లో ఉంది ఈ మార్పు ఉందని నివేదికలు చెబుతున్నాయి.

# గూగుల్‌కు సవాల్ కొత్త సెర్చింజన్ చాట్‌జీపీటీ




ఇప్పటి వరకూ అంతర్జాతీయంగా, జాతీయంగా మనకు తెలియని విషయాల గురించి తెలుసుకోవాలంటే సెర్చింజన్ 'గూగుల్' శరణ్యం.. 'గూగులమ్మ'.. 'గూగుల్ తల్లి'ని అడిగేస్తే ఏ విషయమైనా తెలుస్తుందని చెబుతుంటారు. దశాబ్దాల తరబడి ఇంటర్నెట్ రంగంలో 'సెర్చింజన్'గా ఆధిపత్యం ప్రదర్శిస్తున్న గ్లోబల్ టెక్ దిగ్గజం 'గూగుల్'కు గట్టి పోటీ ఎదురవుతోంది. అదీ ఒక స్టార్టప్ సంస్థ నుంచి పోటీ వస్తోంది. ఇప్పుడు టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చాట్ బోట్ కీలకంగా మారింది. మరో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ వెన్ను దన్నుతో ఏఐ బేస్డ్ చాట్‌జీపీటీ ని ఓపెన్ ఏఐ అనే స్టార్టప్ సంస్థ రెండేండ్ల క్రితం వెలుగులోకి తీసుకొచ్చింది. వచ్చీ రావడంతోనే సంచలనాలు క్రియేట్ చేసింది ఓపెన్ ఏఐ.. చాట్‌జీపీటీ. ప్రతి అంశంపైనా అథంటిక్ సమాచారాన్ని అందిస్తూ గూగుల్‌కు పోటీగా నిలిచింది. తాజాగా గూగుల్‌తో పోటాపోటీ సమాచారం నెటిజన్లకు అందించేందుకు సెర్చింజన్ సామర్థ్యంతో కూడిన ఏఐ చాట్‌బోట్‌ను ఆవిష్కరిస్తోంది చాట్‌జీపీటీ జనరేటివ్. సంబంధిత వెబ్ సోర్సెస్ కూడిన లింకులతో శేరవేగంగా, సమయానుకూల సమాధానాలు ఇచ్చేలా ఓపెన్ ఏఐ చాట్‌జీపీటీ జనరేటివ్‌ను అప్ గ్రేడ్ చేస్తున్నది. ఇంతకు ముందు అందుబాటులో ఉన్న సంప్రదాయ సెర్చింజన్ నుంచే వెబ్ సోర్సెస్ ఉపయోగించుకోనున్నది ఓపెన్ ఏఐ. చాట్‌జీపీటీ హోమ్ పేజ్ యూజర్లకు అవసరమైన టాపిక్స్ మీద నేరుగా ట్యాబ్ ఆప్షన్లు అందిస్తుంది. వాతావరణ పరిస్థితులు, వివిధ స్టాక్స్ ధరలు, స్పోర్ట్స్ స్కోర్లు, బ్రేకింగ్ న్యూస్ తదితర విషయాలపై ట్యాబ్స్ ఉంటాయని ఓపెన్ ఏఐ తెలిపింది. చాట్‌జీపీటీతో అవసరమైన సమాచారం కోసం ఓపెన్ ఏఐతో ఫ్రాన్స్ లీ మొండె, జర్మనీ యాక్సెల్ స్ప్రింగర్, బ్రిటన్ ఫైనాన్సియల్ టైమ్స్ తదితర సంస్థలు కంటెంట్ డీల్ పై సంతకాలు చేశాయి. చాట్‌జీపీటీ.కామ్ వెబ్ సైట్ తోపాటు మొబైల్ యాప్ లోనూ ఈ ఫెసిలిటీ లభిస్తుందని ఓపెన్ ఏఐ వెల్లడించింది. చాట్‌జీపీటీ ప్లస్, చాట్‌జీపీటీ టీమ్ యూజర్లు, సెర్చ్ జీపీటీ వెయిట్ లిస్ట్ యూజర్లకు ఈ సౌకర్యం తక్షణం అందుబాటులోకి తెస్తున్నమని పేర్కొంది. కొన్ని వారాల్లో ఎంటర్ ప్రైజెస్, ఎడ్యుకేషనల్ యూజర్లకు అందుబాటులోకి వస్తున్న ఈ సౌకర్యం.. చాట్‌జీపీటీని ఫ్రీగా వాడుకునే యూజర్లకు చేరువ చేయడానికి కొన్ని నెలల టైం పడుతుందని ఓపెన్ ఏఐ వివరించింది.

# ఐపీఓకు ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ఎప్పుడో తెలుసా




దేశీయ స్టాక్ మార్కెట్లలో ప్రస్తుతం కొంత సానుకూల ధోరణి నెలకొనడంతో స్టార్టప్‌లు మొదలు ఫిన్ టెక్ కంపెనీలు, ఆటోమొబైల్ తదితర కంపెనీలు ఐపీఓ ద్వారా లిస్టింగ్ అవుతున్నాయి. ఇటీవల దక్షిణ కొరియా కార్ల తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా కూడా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టయింది. తాజాగా ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ 'స్విగ్గీ సైతం ఐపీఓకు సిద్ధమైంది. ఈ ఐపీఓ ద్వారా రూ.11,300 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. నవంబర్ మొదటి వారంలో ఐపీఓ ప్రారంభం అవుతుందని తెలుస్తోంది. ఎల్ఐసీ, హ్యుండాయ్ తర్వాత స్విగ్గీదే అతిపెద్ద ఐపీఓ కానున్నది. నవంబర్ ఆరో తేదీన మొదలై ఎనిమిదో తేదీన స్విగ్గీ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ముగుస్తుందని సమాచారం. దీనికి సంబంధించి స్విగ్గీ ఖచ్చితమైన తేదీలు ఈ వారంలోనే వెల్లడించనున్నది. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా రూ.6,800 కోట్లు, తాజా ఈక్విటీ షేర్ల జారీ ద్వారా రూ.4,500 కోట్ల నిధులు సేకరించడం స్విగ్గీ లక్ష్యంగా కనిపిస్తున్నది. మొత్తం 11.2 బిలియన్ డాలర్ల నిధులు సేకరించడమే లక్ష్యంగా స్విగ్గీ ఐపీఓ ఉండనున్నది. ప్రస్తుతం స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి నేపథ్యంలో స్విగ్గీ తన ఐపీఓ ఇన్షియల్ టార్గెట్ 15 బిలియన్ డాలర్ల లక్ష్యంలో 25 శాతానికి కుదించుకున్నట్లు ఆ సంస్థ వర్గాలు చెబుతున్నాయి. 2022లో యూఎస్ అసెట్ మేనేజర్ ఇన్వెస్కో 700 మిలియన్ల డాలర్ల నిధుల సేకరణతో స్విగ్గీ కంపెనీ మార్కెట్ విలువ (ప్రైవేట్) 10.7 బిలియన్ డాలర్లు. మార్క్యూ ఫండ్స్ బ్లాక్ రాక్, కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు (సీపీపీఐబీ) వంటి సంస్థలు ఐపీవో ద్వారా స్విగ్గీలో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉంది. ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ రంగంలో మరో సంస్థ జొమాటోతో స్విగ్గీ పోటీ పడుతున్నది. ఆన్ లైన్ ఫుడ్ డెలివరీతోపాటు కస్టమర్లకు కేవలం 10 నిమిషాల్లో గ్రాసరీ వస్తువుల సరఫరాకు 'క్విక్ కామర్స్' రంగంలో అడుగు పెట్టాయి.

# 50-ఎంపీ రేర్ కెమెరాతో గ్లోబల్ మార్కెట్లలో పోకో సీ75 ఆవిష్కరణ ఇవీ స్పెషిఫికేషన్స్



షియోమీ అనుబంధ సంస్థ పోకో తన పోకో సీ75 ఫోన్‌ను గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరించింది. గత ఆగస్టులో ఆవిష్కరించిన రెడ్‌మీ 14 సీ ఫోన్‌ను రీబ్రాండ్ చేసి పోకో సీ75 ఫోన్ ఆవిష్కరించారని తెలుస్తున్నది. పోకో సీ75 ఫోన్ మీడియాటెక్ హెలియో జీ8 ఆల్ట్రా చిప్ సెట్ తో పని చేస్తుంది. 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ కలిగి ఉంటుంది. 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, 18 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5,160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో పని చేస్తుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ షియోమీ హైపర్ ఓఎస్ స్కిన్ వర్షన్ మీద పని చేస్తుంది. పోకో సీ75 ఫోన్ 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.9,170 (109 డాలర్లు), 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.10,900 (129 డాలర్లు) పలుకుతుంది. పోకో సీ 75 ఫోన్ బ్లాక్, గోల్డ్, గ్రీన్ రంగుల్లో లభిస్తుంది. 6.88 అంగుళాల హెచ్డీం (720 1640 పిక్సెల్స్) ఎల్సీడీ స్క్రీన్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 600 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, మీడియాటెక్ హెలియో జీ81 ఆల్ట్రా ప్రాసెసర్‌తో పని చేస్తుంది. పోకో సీ75 ఫోన్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, అన్ స్పెసిఫైడ్ యాగ్జిలరీ లెన్స్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 13-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా ఉంటాయి. 4జీ ఎల్టీఈ, డ్యుయల్ బాండ్ వై-ఫై, బ్లూటూత్ 5.4, జీపీఎస్, ఎన్ఎఫ్‌సీ, 3.5 ఎంఎం హెడ్ ఫోన్ జాక్, యూఎస్బీ టైప్ %-% సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. అంబియెంట్ లైట్ సెన్సర్, యాక్సెలరో మీటర్, ఈ-కంపాస్, వర్చువల్ ప్రాగ్జిమిటీ సెన్సర్ ఉంటాయి. 18వాట్ల చార్జింగ్ మద్దతుతో 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com